# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 25 | డిసెంబరు, 2025 | పేజీలు :08


# ప్రజా సమస్యలపై దృష్టి



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**నూతన సర్పంచ్‌లు ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం కాటారం మండలకేంద్రంలోని ఏవిఎస్ ఫంక్షన్ హాల్‌లో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాదేవపూర్;కాటారం,పలిమెల,మల్హార్,మహా ముత్తారం మండలాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్‌లను రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన అభ్యర్థులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను పరిశ్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.కాగ్రేస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృసి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పోరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి,జాల్లి గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య,కాంగ్రేస పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్,నియోజక వర్గ అధ్యోఉడు చీమల సందీప్,తదితరులు పాల్గొన్నారు.

**బెగ్లూర్,కుదురుపల్లి సర్పంచ్‌లకు ఘనంగా సన్మానించిన మంత్రి**

కాటారం మండలకేంద్రంలోని ఏవిఎస్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ఐ టి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తె లిపి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కుదురు పల్లి సర్పంచ్ చల్ల సమ్మి రెడ్డి,ఉపసర్పంచ్ అమురాజి యశోద,బెగ్లూర్ సర్పంచ్ ఆకుల రాజయ్య,ఉప సర్పంచ్ సదానందం లను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారిని ప్రల సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి,జిల్లా గ్రందాలయ చైరెన్ కోట రాజబాబు,కాంగ్రేస పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,మాజీ వ్యవసాయ సహాకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ వార్డు సభ్యులకు సన్మానం

**ప్రజాపక్షం, తొర్రూరు :** మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, సిపిఐవార్డు సభ్యులను సిపిఐతొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అమ్మాపురం గ్రామ సర్పంచ్ ముద్దం సునీతా వీరారెడ్డి, ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, సీపీఐ వార్డు సభ్యులు డొనక యాకయ్య, కోటగిరి చైతన్య, గణపురం సునీతలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల కంచుకోట అని అన్నారు. అ మ్మాపురం గ్రామం కమ్యూనిస్టు పార్టీ గ్రామాభివృ ద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీకి మద్దతునుచ్చి సిపిఐ పా ర్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిని, వార్డు సభ్యులను అధిక మెజార్టీతో గెలిపించుకొని పాలకవర్గంలో కీలకపాత్ర పోషించిందన్నారు.

రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సిపిఐ వార్డు సభ్యులు తమ బాధ్యతగా తోడ్పాటునందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మ ణ్, అమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ మామిండ్లపల్లి రమేశ్, రైతు సంఘం నాయకులు కోటగిరి యాకాంతం, పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి, పబ్బోజు ఏకాంతాచారి పాల్గొన్నారు.

# మల్టీ-ఆర్గాన్ ఫెయిల్యూర్ బాధితుడిని కాపాడిన వైద్యులు



వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు అత్యంత క్లిష్టమైన, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక రోడ్డు ప్రమాద బాధితుడిని తమ అసాధారణ వైద్య నైపుణ్యంతో కాపాడి పునర్జన్మ ప్రసాదించారు.

వివరాలు మెయిన్‌లో...

# అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / నర్సంపేట :** అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తి క్యాలెండర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎస్‌పి పార్టీ, డిపిఎస్ . ప్రతినిధి బృందంతో పాటు గుడిసె వాసులు ఎమ్మెల్యేకు గుడిసెవాసుల సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా దళిత రత్న కళ్ళపెల్లి ప్రణయ్ దీప్, ఎంఎస్ఎస్‌పి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అందే రవి మాదిగ, డిబి డిపిఎస్ జాతీయ ప్రతినిధి తడుగుల విజయ్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర పార్టీ నాయకులు జలగం రమేష్‌లు మాట్లాడుతూ గరీబు, బస్తి గుడిసెలు వేసుకొని ఐదు సంవత్సరాలు గడుస్తుందని, కరెంటు, త్రాగునీరు, ఇంటి నెంబర్, రోడ్డు సౌకర్యం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కొరారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి గుడిసె వాసులను ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గుంపుల మాలతిలత, మహాజన మహిళా సమస్య జిల్లా అధ్యక్షురాలు మునిగే యాకోబు, కొలకనూరు నిరంజన్, వీరేశం, మాదాసి బాబు, దామెర సుధాకర్, ఉప్పన్న, సాంబయ్య, రవి, ఆశానమ్మ, శారద, మల్లికాంబ, విమల, సారమ్మ, కౌసల్య, మల్లికాంబ, భద్రమ్మ, ప్రమీల, సుధా తదితరులు పాల్గొన్నారు.

# దొంగ అవతారం ఎత్తిన రాపిడో డ్రైవర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** అతడు అందరకి రాపిడో డ్రైవర్ గానే తెలుసు కానీ అతడిలో ఉన్న దొంగ బుద్ది ఎవరికి తెలియదు. జల్సాలు ఇతర అప్పులు తీర్చుకోవాలని ఉద్దేశంతో దొంగ అవతారం ఎత్తి ఏకంగా ఓ మహిళను కత్తితో పొడచి మెడలో ఉన్న బంగారు పుస్తేలతాడును ఎత్తుకెళ్లాడు. ఇందుకు సంబందించిన వివరాలను సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మునిపల్లి మండలం తాడిపల్లి గ్రామానికి చెందిన మ్యాతరి జగన్ (37) రాపిడో డ్రైవర్ పనిచేస్తూ ప్రస్తుతం ఇస్నాపూర్‌లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. అయితే తన జల్సాలు ఇతర అప్పులు తీర్చుకునేందుకు వచ్చిన ఆదాయం సరిపోలేదన భావించి అతడు ఓంటరిగా ఉన్న ఆమెను చూసి నిందితుడైన జగన్ ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును ఇవ్వాలని కత్తితో బెదిరించాడు. ఆమె నిరాకరించడంతో అదే కత్తితో మెడపై కపులో పొడచి బంగారు గొలుసుని ఎత్తుకెళ్లాడు ఈ మేరకు కేసు నమోద చేసుకున్న సంగారెడ్డి పోలీసు లు సీసీ ఎస్ పోలీసుల సహకారంతో సాంకేతక ఆదారాలతో నిందితున్ని 24 గంటల్లోపే పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాగా నిందితుడు వద్ద నుంచి నాలుగు తులాల బంగారు గొలుసు ఓ పాటు ఒక బైకు ను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీసీఎస్ ఇన్సెపెక్టర్ శివకుమార్,ను డీఎస్పీ నగదు రివార్డుతో సత్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో సంగారెడ్డి సీఐ క్రాంతి కుమార్, ఎస్సై మధుసూదన్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ క్రాంత్‌లు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటా ..

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**అధైర్యపడొద్దు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యేపుట్ట మధూకర్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని కేదారి గీతా బాయి నివాసంలో నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పును గౌరవించి ప్రజలకు అందుబాటులో ఉండాలె కాని మనోధైర్యం కోల్పోవద్దని అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని ఏదో కోల్పోయామనే భావన ఉండొద్దని,ఓటమి గెలుపుకు పునాది అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ బిఆర్ఎస్ ఆర్యకర్త నాయకుడు,సైనికుల్లా పని చేయాసారని కొనియాడారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయడంలో భాగస్వాములు కావాలని అన్నారు.ప్రజల గుండెల్లో గులాబి జెండా చెరగని ముద్రలా ఉంటుందని పరిస్తితుల కారణంగా ప్రజా తీర్పు మారుతుందని అధైర్యపడొద్దని పార్టీ ఎల్లప్పుడు మనకు అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు జక్కు రాకేష్ ,శ్రీపతి బాపు,దేవేందర్,అలీంఖాన్, మనోహర్ ,మహిళా నాయకురాలు గీతా బాయి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ అజ్మీరా భారత్ నాయక్‌కు సన్మానం



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అప్పరాజుపల్లి నూతన సర్పంచ్ అజ్మీరా భారత్ నాయక్ ను ఎఆర్ తండా యూత్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్ అజ్మీరా భారత్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అప్పరాజుపల్లి గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తానని అన్నారు. ఈసందర్బంగా ఎఆర్ తండా యూత్ సభ్యులు కలిసినూతనసర్పంచ్ సన్మానించడం జరిగిం ది.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకలు బోడ యాకయ్య పదువాల పెద్ద ఎల్లమ్మ శివరాత్రి కనుకమ్మ షేక్ యాకుబ్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న గూడూరు మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ వాంగుడోత్ సునీత కోమ్మాలునాయక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిండెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి నాయకులు కలిసి పరామర్శించారు.ఈసందర్బంగా వారి చిత్రపటాలకు పూలతో నివాళులర్పించి వారి కుటుంబాలకు 50 కేజీల చోప్పున బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి కాంగ్రెస్ నాయకులు సంపత్ ఎండి రసూల్ యాకయ్య గంగయ్య చిరబోయిన కుమార్ ఏకాంబరం పేరాల సురేందర్ బుర్ర జోగయ్య నాగయ్య వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం

### కార్మికుల శ్రమను గుర్తించడంలో విఫలమైన ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి




**ప్రజాపక్షం/భూపాలపల్లి :**అత్యంత వైభవంగా నిర్వహించే సింగరేణి ఆవిర్భావ వేడుకలను యాజమాన్యం మొక్కుబడిగా వేడుకలు నిర్వహించారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆరోపించారు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్మికుల శ్రమను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. కార్మికులకు, సింగరేణి ఉద్యోగులకు పెద్ద పండుగ అని గతంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేవారని, సింగరేణి దే సందర్భంగా కార్మికులను, ఉద్యోగులను సత్కరించుకునే సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు గేమ్స్ వంటివి నిర్వహించే వారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సొమ్ముతో సోకులు పడి, సింగరేణి కార్మికుల శ్రమను గుర్తించడంలో విఫలమైందని విమర్శించారు. నేడు మెడికల్ బోర్డు పెట్టడం లేదని, అందులో జరిగే అన్యా యాలపై ఊసే లేదని అన్నారు. 1000 క్వార్టర్స్ అనుకుని డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి దానిని కాలబెట్టడంతో వాయు కాలుష్యం తో పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్నారని డంపింగ్ యార్డు వద్దకు వెళ్ళి పరిశీలించి, సింగరేణి జిఎం తో ఫోన్లో వివరించి, వెంటనే డంపింగ్ యార్డు అక్కడి నుండి తరలించాలని కోరడం జరిగిందని తెలిపారు.

**పాత్రికేయ మిత్రుడు చనిపోవడం బాధాకరం**

పాత్రికేయ మిత్రుడు కీ.శే అరెల్లి నరేందర్ అనారోగ్యంతో మరణించడం చాలా బాధాక రమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.

**క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర**

నేడు జీసస్ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సోదరులు జరుపు కుంటున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆ జీసస్ ఆశీస్సులు ఉండాలని క్రిస్టియన్ సోదరీ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కటకం జనార్దన్, బుర్ర రమేష్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

### కృతజ్ఞతలు తెలిపిన నాయకులు, ప్రజలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మంథని నియోజక వర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాతో పాటు మంథని మండలంలో 14 బిటి రోడ్లను 12 సిఆర్ఆర్,2 డిఎంఎఫ్టి గ్రాంట్‌కు సంబంధించిన అభివృద్ధిపనులకు గాను 43 కోట్ల 93 లక్షల నిధులు మంజూరు చేసారని మంత్రి కార్యాలయం అధికారులు తెలిపారు.ఈ మేరకు బుధవారం వివిధ పనులకు సంబందించి వివరాలను విడుదల చేసారు.జడ్పి రోడ్డు నర్సింగా పూర్ ఉండి పాత రేగుల గూడెం వరకు 2.30 కోట్లు పిడబ్ల్యూడి రోడ్డు కాటారం ఉండి సబ్ స్టేషన్‌పల్లి వయా దుబ్బగుడం వరకు 3 కోట్లు,మంథని మండలంలోని నాగారం ఎక్స్ రోడ్డు నుండి వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు కన్నాల గ్రామం 2.50 కోట్లు,వల్లెంకుంట నుండి మానేరు వరకు 1.80 కోట్లు,పిడబ్ల్యూడి రోడ్డు గుమ్నూరు నుండి పిడబ్ల్యూడి రోడ్డు కాకర పల్లి దొంతుల పల్లి వరకు 3075 కోట్లు డిఎంఎఫ్టి నిధులు,మహాదేవపూర్ నుండి గోదావరి ఫకీర్ వాడ వరకు 3 కోట్లు,హరిపురం నుండి పోతారం వయా ల్యాంక్ బండ్ 2 కోట్లు, చిన్న ఓదెల నుండి మానేరు వరకు కోటి ,వైండింగ్,స్ట్రెంథనింగ్ రోడ్డు పెంచికల్ పేట్ నుండా ఎఫ్‌సిఐ గేట్ వరకు 9.90 కోట్లు డిఎంఎఫటి,గ్రాంటు,పిడబ్ల్యూడి రోడ్డు నుండి విలోచవరం వయా అయ్యగారి చెరువు వరకు 3.62 కోట్లు,కన్నాల నుండి మల్లేపల్లి వరకు 1.82 కోట్లు,పిడబ్ల్యూడి రోడ్డు నుండి గోదావరి వయా పలిమెల 3.24 కోట్లు,ఆర్అండ్బి రోడ్డు సుబ్బయ్య పల్లి నుండి ఆర్అండ బి రోడ్డు ప్రతాపగిరి వరకు 3.50 కోట్లు,బిటి రోడ్డు బెగ్లూర నుండి గోదావరి వాయా హనుమాన్ టెంపుల్ వరకు 2.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రజలు,ప్రజా ప్రతినధులు,కాగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి



**ప్రజాపక్షం/తొర్రూరు:** యువత మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా మూఢనమ్మకాల నిర్మూలన సంఘం చీఫ్ డాక్టర్ బైరి నరేశ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని జ్ఞాన గృహాన్ని బైరి నరేశ్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాల నిర్మూలన సంఘంకు జిల్లా అధ్యక్షులుగా మంగళపల్లి శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగరాజులను నియమించారు. అనంతరం నరేశ్ మాట్లాడుతూ రోజు రోజుకు మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన కోసం తగిన కృషి చేయాలని అన్నారు. జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత మాట్లాడుతూ మూఢనమ్మకాలతో మహిళలే ఎక్కువగా నష్టపోతున్నారని, అనుసరించడం మానేసి ఆలోచించాలన్నారు. అక్షరాస్యత పెరిగినా ఆర్థికంగా ఎదిగినా మంత్ర, తంత్రాలు నమ్ముతున్నారని అన్నారు. ప్రజలంతా శాస్త్రీయంగా జీవించడం అలవర్చుకోవాలన్నారు. నూతన అ ధ్యక్ష, కార్యదర్శులు జిల్లాలో మూఢనమ్మకాల నిర్మూలన కు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు అచ్యుత్‌రాజ్, సంఘం బాధ్యులు, సామాజిక కార్యకర్త రాయిశెట్టి యాకేందర్, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా తుంపిల్ల శ్రీనివాస్

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన తుంపిల్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియమించింది. ఈ పదవిలో మూడేళ్ల పాటు కానీ తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కొనసాగుతారు. తెలంగాణ హైకోర్టు అన్ని జిల్లాల పరిధిలో కేంద్ర ప్రభుత్వం తరపున కేసులను ఆయా కోర్టులలో వాదించేందుకు స్టాండింగ్ మరియు అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్స్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా మహబూబాబాద్ జిల్లాకు గాను స్టాండింగ్ గవర్నమెంట్ కౌన్సిల్‌గా తుంపిల్ల శ్రీనివాస్, అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ గా యెడ్లపల్లి బృందాధరరావు, నలుసాని ప్రభాకర్ రెడ్డిలను నియమించారు. న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్ గత 20 సంవత్సరాలుగా పలు సివిల్ క్రిమినల్ కేసులను పరిష్కరించడానికి కృషి చేశారు. గతంలో కూడా అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు.తెలంగాణ సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, అణగారిన వర్గాల ప్రజలకు ఉండగా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూనే రాజకీయపరంగా వాళ్ళ హక్కులను కాపాడుట కోసం తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి రాజకీయపరమైన ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యార్థి దశ లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో చురుకుగా పాల్గొన్నారు. వారి సేవలను గుర్తించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమించారు. వారి నియామకానికి సహకరించిన రాష్ట్ర బిజెపి లీగల్ సెల్ మరియు బిజెపి జిల్లా నాయకులకు నలసాని ప్రభాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు,కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఒద్దిరాజు రామచంద్రరావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వల్లభు వెంకటేశ్వర్లు కు వారు ధన్యవాదాలు తెలిపారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో చేయూత: ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు కల్యాణ లక్ష్మి , షాదీముబారక్ పథకం చేయూత అందిస్తుందని స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహశిల్దార్ ఎల్ ఫణికిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై మండలానికి సంబంధించిన 95 మంది కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.95లక్షల 11వేల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. గ్రామాలలో ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జి ల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్‌డిఓ గోపిరామ్, ఎంపిడిఓ శ్రీనివాసులు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జగదీ ష్ చందర్‌రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, సిద్దేష్, కుమార్, భాస్కర్ యాదవ్, సర్పంచ్‌లు ఉమారాణి రాజీవ్, అ బ్రహం, రాజు, అశోక్, సదానందం, సునీత శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## గూడూరు నూతన సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గూడూరు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ వాంగుడోత్ సునీత కోమ్మాలునాయక్ ను అబ్దుల్ కలాం వాకర్ అసోసియేషన్ సభ్యలు బుధవారం ఘనంగా సన్మానించారు.ఈసందర్బంగా గూడూరు మండల కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం అని నివాదంతో స్థాపించినటువంటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్కర్స్ అసోసియేషన్ గూడూరు అధ్యక్షుడు మోయబోయిన వెంకన్న అధ్యక్షతన గూడూరు నూతన సర్పంచ్ సనీత కోమ్మాలను గ్రౌండ్‌లోకి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.ఈసందర్బంగా వాకర్ అధ్యక్షుడు మాట్లాడుతూ కోమ్మాలునాయక్ అబ్దుల్ కలాం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా ఉండడం గతంలో మా అసోసియేషన్ ముందు నడవడం గొప్ప విషయం అని కొనియాడారు. వాకర్ ప్రధానకార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ మనలో ఒకరు సర్పంచ్‌గా ఉండడం అదృష్టమని గూడూరు ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.వాకర్ గౌరవ సలహాదారుడు సిఐ సూర్యప్రకాశ్ మాట్లాడుతూ కొమ్మలు నాయక్ గతం నుండి ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారని ఇక ముందు కూడా యువకులు మత్తు పానీయాలు గంజాయి సేవించకుండా ప్రత్యేకమైన చరవ తీసుకోని ప్రజల మరెన్నో సేవ కార్యక్రమాలు చేయాలని ఆశించారు.సందర్బంగా సర్పంచ్ సనీత కోమ్మాలునాయక్ మాట్లాడుతూ నేను మీలో ఒకటిన్నని ఒకటిగా నడిచిన వాడినని మీరు ఇచ్చిన ఈపదవి అవకాశాన్ని సద్వియోగం చుసుకుంటూ భవిష్యత్తులో వాకింగ్ చేయాడానికి మంచి మైదానాన్ని ఏర్పాటు చేసి జిమ్ పెట్టడానికి నావంతు మీకృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలోవాకర్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

# దళితులను రెచ్చగొట్టి కడియం దిష్టిబొమ్మల దగ్ధం చేస్తావా?

గ్రామాలకు వస్తే తరిమికొడతాం..

కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రమేశ్




**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** అభివృద్ధి కోసం మా నాయకుడు కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరితే మీరెందుకు రెచ్చిపోతున్నారు. దిష్టిబొమ్మలు ఎందుకు కాల్చివేస్తున్నారు. దళిత ద్రోహి డాక్టర్ తాటికొండ రాజయ్య దళిత బంధు పేరుతో రూ. రెండు లక్షలు దళితుల వద్దే తీసుకున్న నాయకుడు దిష్టిబొమ్మలను దగ్ధం చేయించి దళితులపైనే కేసులు పెట్టించే విధంగా రాజయ్య ఉసిగొల్పుతున్నాడనే తప్పా కడియం శ్రీహరికి ఎలాంటి సంబంధం లేదని, కడియంపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా రాజయ్యను గ్రామాలకు వస్తే తరిమికొడతామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు నాలుగు రోజుల నుంచి కడియం శ్రీహరిపై రాజయ్య అనుచరులు ఏవేవో మాటలు మాట్లాడుతున్నారని, దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారని సిగ్గు లేకుండా డాక్టర్ రాజయ్య చేయిస్తున్న పనులను ఆయన తీవ్రంగా విమర్శించారు. బీఆర్‌ఎస్‌కు టికెట్ ఇవ్వకపోతే ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లి కాంగ్రెస్ నాయకుల చుట్టూ తిరిగింది నీవు కాదా.. నీవు ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళిత బంధు పపేరుతో దళితుల మధ్య రూ. 2 లక్షలు తీసుకొని దళితులకు ద్రోహం చేసింది నీవు కాదా అన్నారు. గత ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ పోటీచేసే అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకున్నది నీవు కదా.. నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించిన నీవు అభివృద్ధి కోసం పనిచేస్తున్న మా నాయకుడిపై విమర్శలు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొండి మీ నాయకులు, నువ్వు జాగ్రత్త గ్రామాలకు వస్తే తరిమికొడతామన్నారు. దళితుల పక్షాన ఉన్నాం కడియం శ్రీహరి అండగా ఉన్నాం. నీవే నా నీతులు పలికేది పదేళ్లు అధికారంలో ఉన్న నీవు నీ వర్గానికి ఏమి ఎలిగ పెట్టావు.. ఏం అభివృద్ధి పనులు చేశావు.. ఎక్కడో నిరూపించుకోగలుగుతావా రూ. 1400 కోట్లు తీసుకొచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధి పనులు చేస్తా ఉంటే కనులు మూసుకొని చూస్తున్నావన్నారు. మొన్నటికి మొన్న నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులను గెలుచుకున్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపే కాంగ్రెస్ ప్రభుత్వం వైపే ఉన్నారు. కడియం శ్రీహరి అభివృద్ధిని చూసి ఓట్లు వేశారు. అక్కడక్కడ గెలిచిన నువ్వు ఇంత మాట్లాడితే రాష్ట్రంలో పెద్ద మొత్తంలో పంచాయతీలను కైవసం చేసుకున్న మేము ఏం మాట్లాడాలన్నారు. ఇప్పటికైనా స్థాయి మర్చి మాట్లాడితే తగదు కనుక దళితుల మధ్య కొట్లాటలు పెట్టే విధంగా నీ పద్ధతి మార్చుకొని చక్కగా డాక్టర్ వృత్తి చేసుకోమంటూ ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ స్వామినాయక్, దర్గయ్య, సర్పంచ్ వెంకటేశ్, వెంకట్‌రెడ్డి, జోసఫ్, వెంకటయ్య, అబ్రహం, గాలి కొమురయ్యలతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి అభిషేకం చేసిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండలకేంద్రంలోని నాగేంద్రగిరి శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు ,అభిషేకం చేసారు.అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వారి కృప రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక లాభాలు రావాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ శర్మ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరిం చుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవా భావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సౌహార్దంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

## నట్టల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో గొర్రెలు మరియు మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని చెల్పూర్ గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు మరియు మేకలకు ప్రతి సంవత్సరం మూడుసార్లు నటుల నివారణ మందు త్రాగించాలని సూచించారు. పశు వైద్యాధికారి డాక్టర్ సూరం బాలకృష్ణ మాట్లాడుతూ నివారణ మందు వలన గొర్రెలు మరియు మేకలలో నట్టలను సమూలంగా నిర్మూలించడం జరుగుతుంది. అదే విధంగా జీవాలలో పునరుత్పత్తి సామర్థం పెరిగి మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 856 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, కరోబార్ వేణు, రఘు, రాజిరెడ్డి, రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎస్ఐలను కలిసిన గణపురం సర్పంచ్



**ప్రజాపక్షం/గణపురం;** నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు బుధవారం గణపురం తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ గైక వాడ అమూల్యలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు. కలిసికట్టుగా పని చేసిగణపురంపంచాయతీనిఉత్తమగ్రామపంచాయతీగాతీర్చిదిద్దే లా సహాయసహకారాలుఅందజేయాలని అధికారులకు విజ్ఞప్తి చే శారు.

## అక్రమ కట్టడాలను తొలగించాలని సర్పంచ్‌కు వినతిపత్రం

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు వడ్లకొండ నారాయణ ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి గుడి బోరు వద్ద అక్రమంగా నిర్మాణం చేపడుతున్న బాత్రూం లెట్రిన్ ను ఆపాలని గ్రామ సర్పంచ్ కట్కూరి రాధికా శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ నిర్మాణ సభ్యులు మరియు యువ జన నాయకులు గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/గణపురం:** బుధవారం గణపురం మండల కేంద్రంలో గడ్డమీది రాకేష్ ప్రత్యూష ల కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య గారి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన వధూవరు లు చి. శ్రీకాంత్‌చి. ల. సౌ. పల్లవి ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, గణపురం బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు హాఫీజ్, నాయకులు గాజర్ల చింటూ గౌడ్, యండి ఇమ్రాన్, యం వాజిత్, షేక్ సలీం, ఆరెల్లి అభి, తరాల భరత్, షేక్ బాబి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌పి

**ప్రజాపక్షం/భూపాలపల్లి** :ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం వంటి విలువలను ఆయన బోధనలు మనకు తెలియజేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రతి ఒక్కరిపై ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఆకాంక్షించారు.

## ముదిరాజ్ సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల పరిధిలో నూతనంగా ఎన్నుకోబడిన ముదిరాజ్ సర్పంచులు కొండాపురం గ్రామ సర్పంచ్ మద్దెల విజయ అశోక్, వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ ముప్పిడి నాగరాజు లను మరియు వార్డు సభ్యులకు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు చాడ కిష్టస్వామి ముదిరాజ్, మత్స్య శాఖ కార్యదర్శి కొంతం గణపతి, మత్స్య శాఖ డైరెక్టర్ గుల్లా రాజకుమార్, మునిగాల రమేష్,సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి జోడు ప్రదీప్, నాయకులు గంగారావేణి నరేందర్, తీగల శ్రీకాంత్, కీర్తి, రాజు, అచ్చునూరి సంపత్, బొల్లా గణేష్, చాగర్ల శ్రీనివాస్, మునిగాలా దయాకర్, మేడి చందుపాల్గొన్నారు.

## మంత్రికి వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేటమండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మించాలని, మాల కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పుల్లో పనులలో భాగంగా తీసినందున మళ్లీ పునర్నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ కు వినతి పత్రం అందచేయడం జరిగిందని మండల మాల మహానాడు నాయకులు బందారి చంద్రయ్య ,డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికీ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం, లేదని, అలాగే మాల సంగం కమ్యూనిటీ హాల్ లేదని అన్నారు. అందుకు మంత్రి గారు సానుకూలంగా స్పందించి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు బొమ్మల మైసయ్య, మాలల హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు దుర్గన్న, వెంకట్, మాసాయిపేట మల్లేశం, కుమార్, దండెపు మైపాల్ ఎంకే శ్రీకాంత్, ఎల్ఐసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి

ప్రజాపక్షం / నర్సంపేట : రాష్ట్రంలో పేరుకుపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రిసార్ట్స్ లో టిఎస్‌యుటిఎఫ్ వరంగల్ జిల్లా విస్తృత కమిటీ సమావేశం వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భాంగా రవి మాట్లాడుతూ 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో టెట్ పై రివ్యూ పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న టెట్ పై నిర్వహించ తలపెట్టిన పార్లమెంట్ మార్చ్ లో భాగంగా జనవరి 5,6 తేదీలలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అసంబద్ధంగా ఉన్న 10 తరగతి టైం ను మార్చాలని, ఒక్కొక్క పరీక్షకు మధ్య 5 నుండి 6 రోజుల విరామం ఇవ్వడం సరి కాదన్నారు.వెంటనే పెండింగ్ బిల్లులు, డి.ఎ లు, పిఆర్‌సి ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, 2003 డిఎస్‌సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ అంశాలను సిలబస్ నుండి తొలగించడం, మూఢ విశ్వాసాలను పెంపొందించే విధంగా, విద్యా ప్రైవేటీకరణను ప్రోత్సహించే విధంగా ఉన్న నూతన విద్యా విధానం (ఎన్.ఇ.పి 2020) ను రద్దు చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తున్న సంఘంగా ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ అలుపెరుగని కృషి చేస్తున్నామన్నారు. గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవి ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల టైం ను మార్పు చేయాలన్నారు. కుటుంబ సంక్షేమ నిధి (ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్) పథకంలో భాగంగా అకాలంగా మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు 6 లక్షల రూపాయలు అందజేస్తూ ఆ కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటూ సామాజిక బాధ్యతతో పని చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.సోమశేఖర్, మల్లారెడ్డి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కుసుమ భద్రయ్య, అట్ల వెంకటేశ్వర్లు, పట్టాభి, జిల్లా ప్రధానకార్యదర్శి సి. సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, మర్రి అన్నాదేవి, కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, కార్యదర్శులు పాక శ్రీనివాస్, జి.విజయ్, టి.లింగమూర్తి, తాబేటి కుమార్, కొంగర రవీందర్, కె.రమేష్, డి.సమ్మక్క, నామోజు శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారంలో పాల్గొన్న సర్పంచ్

ప్రజాపక్షం/ఖానాపూర్:ఖానాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 22న జరిగిన ప్రమాణ స్వీకారంలో అనివార్య కారణాల వలన ప్రమాణ స్వీకారంలో పాల్గొనని వార్డు సభ్యులు పల్నాటి నిర్మల శ్రీను, కందుల రమాదేవి సాంబయ్య, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, ఎండి ఆరిఫా..ముస్తఫా, తోటకూరి సంధ్య రాజులతో పంచాయతీ కార్యదర్శి సుప్రజ ఆధ్వర్యంలో సర్పంచ్ సమక్షంలో గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కత్తుల కొమురయ్య

ప్రజాపక్షం/తరిగొప్పుల: మాన్సింగ్ తండాకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కత్తుల కొమురయ్యను మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డిసిసిఅధ్యక్షుడు లకావత్ ధన్వంతి ఆ దేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పర్టీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో బుధవారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా అలపతి నాయక్, ప్రధాన కార్యదర్శిగా సుదాకర్, కోశాధికారిగా సుజాత, సభ్యులుగా అంజయ్య, తార కుమార్, సుగుణ, జ్యోతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అర్జుల మధుసూధన్‌రెడ్డి, కనకయ్య, శివకుమార్, సంపత్ నాయక్, రాజు, భీమా నాయక్, చంద్రయ్య, సదయ్య, రమేష్, పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేటలో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సలేంద్రి కనకయ్యకు సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందించారు. అనంతరం బచ్చన్నపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మచారి సోదరుని ఇంట్లో జరిగిన శుభ కార్యానికి హాజరయ్యారు. తర్వాత కొన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కమలాకర్ మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మసూద్, సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, బండ నాగారం సర్పంచ్ రాములు, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, బాలరాజు, రమేష్, నరేష్, శ్రీను, రాజేష్, వెంకట్‌రెడ్డి, సిద్దిరాములు, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

ప్రజాపక్షం/హనుమకొండ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఈ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు హృదయపూర్వకంగా క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.క్రిస్మస్ పండుగ ద్వారా ప్రపంచానికి శాంతి సందేశం అందించిన, మానవత్వం, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అందరికీ గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన పేర్కొన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని రెండు ప్రధాన చర్చిలకు ఒక్కొక్కటికి రూ.1,00,000 చొప్పున మొత్తం రూ.2 లక్షల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులు క్రిస్మస్ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు దోహదపడతాయని తెలిపారు.అదేవిధంగా నియోజకవర్గంలోని 50 చర్చిలకు సుందరీకరణ, అలంకరణ పనుల నిమిత్తం ఒక్కొక్క చర్చికి రూ.30,000 చొప్పున నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ చర్యలతో చర్చిల పరిసరాలు పండుగ శోభతో మరింత ఆహ్లాదకరంగా మారనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మతాల మధ్య ఐక్యత, సామరస్యమే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపనిఅన్నారు.ఈ క్రిస్మస్ సందర్భంగా వరంగల్ పశ్చిమ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధి నిండాలని కోరుకుంటూ, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## క్రైస్తవ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది

ప్రజాపక్షం/దుబ్బాక: క్రైస్తవ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన క్రిస్మస్ సంబరాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు పెన్షన్ల వంటి పథకాలు అమలులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలుగా రాష్ట్రంలో రూ. 27వేల కోట్లను అందించినట్లు తెలిపారు. క్రిస్మస్ పండుగను పరిష్కరించుకొని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డితో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ రమేశ్, పాస్టర్లు, క్రైస్తవులు తదితరులు ఉన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

### వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం* ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

ప్రజాపక్షం/సంగెం వినియోగదారులు వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తమ హక్కులు మరియు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పేర్కొన్నారు. సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలు పరిష్కార మార్గాలు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆమె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

**విజేతలు వీరే..**

ఈ పోటీల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి (కేజీబీవీ) చెందిన విద్యార్థిని బి. రక్షిత ప్రథమ బహుమతి సాధించగా, సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పెరమండ్ల చరణ్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు.

**చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు చైతన్యం అవసరమని, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంలో వినియోగదారుల సంఘాలు కీలక పాత్ర పోషించాలని కోరారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాల పట్ల, సామాజిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

ఈ కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్, ప్రముఖ సమాజ సేవకులు పులి రాజశేఖర్, గైడ్ టీచర్ తాటిపాముల రమేష్, కస్తూరిబా పాఠశాల పి.టి. పద్మ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : క్రిస్మస్ పండగను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య పాల్గొని సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసిసిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, మానవత్వం, ప్రేమ, వంటి విలువలను ఈ పండుగ గుర్తుచేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావు,ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, పరిపాలనాధికారి కోలా రాజేష్ ,డెమో వి.అశోక్ రెడ్డి, సూపరింటెండెంట్ వేణు,గణాంక అధికారి ప్రసన్న కుమార్, డిపిఓ రుక్ముద్దీన్, సుదర్శన్, కమలాకర్, హెచ్ఇఓ లు యాదా నాయక్, ఖాదర్ అబ్బాస్ రాజేశ్వర్ రెడ్డి,అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

**బన్ను న్యూరో హెల్త్ రిహబిలిటేషన్ ఇన్‌స్టిట్యూట్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో:** బుధవారం జులైవాడలో ప్రి–క్రిస్మస్ వేడుకలు సంతోషంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, సౌభ్రాతృత్వం, మానవత్వం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు.ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడంలో సేవా సంస్థల పాత్ర ఎంతో కీలకమని, ముఖ్యంగా ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో బన్ను న్యూరో హెల్త్ రిహబిలిటేషన్ ఇన్స్టిట్యూట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మానవత్వ విలువలను పాటించాలని పిలుపునిచ్చారు.క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నృత్యాలు, ఉల్లాసభరితమైన కార్యక్రమాలతో వేడుకలు సందడిగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరమల్ల కిరణకుమారి, జిల్లా వెల్ఫేర్ సిబ్బంది రవి , తేజస్వి, రాజేష్ , బన్ను సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర అంకూస్ ఇకలేరు...



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల కేంద్రంలో అందరికీ ఆప్యాయంగా పరిచయమైన ఎర్ర అంకుస్ ఇక లేరు. మహమ్మద్ అంకూస్‌గా అసలు పేరు ఉన్న ఆయన, మండల కేంద్రంలోని నాగ వీరయ్య కిరాణా షాపులో గుమస్తాగా పనిచేస్తూ ఎందరికో వ్యాపార మెలకువలు నేర్పిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. జీవనోపాధి కోసం కష్టపడుతూ, వారాంతపు సంతలలో అల్లం, వెల్లిగడ్డ, మసాలా దినుసులు విక్రయిస్తూ నిజాయితీగా జీవితం సాగించిన అంకుస్ అందరికి తలలో నాలుకలా ఉండేవారు. ఇదే షాపులో మరో మహ్మద్ అంకుస్ పనిచేయడంతో, రంగు ఆధారంగా నలుపు రంగు ఉన్న వ్యక్తిని నల్ల అంకుస్, ఎర్రగా ఉండే ఇతనని ఎర్ర అంకుస్‌గా మండల ప్రజలు స్నేహపూర్వకంగా పిలుచుకునేవారు. అనారోగ్యంతో బాధపడుతున్న అంకుస్ మంగళవారం రాత్రి మృతి చెందడంతో నెక్కొండ మండల కేంద్రంలోని అతని మిత్రబృందం విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట న్యాయస్థాన ఏజిపి బండి శివకుమార్, షబ్బీర్ అలీ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మారం రాము, గరికపాటి కృష్ణారావు, ఈదునూరి సాయి కృష్ణతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంకుస్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాధారణ జీవితం గడిపినా, తన శ్రమతో మంచితనంతో మండల ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఎర్ర అంకుస్ మృతి తీరని లోటుగా స్థానికులు పేర్కొంటున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని పలువురు ఆకాంక్షించారు.

# వివాహిత ఆత్మహత్య కేసులో నలుగురి అరెస్ట్, రిమాండ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** సాల్వాపూర్‌లో అనుశ్రీ అనే వివాహిత ఆత్మహత్య కేసులో గ్రామానికి చెందిన నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు. ఈ విషయమై బుధవారం ఏసీపీ పండరి చేతన్ నితిన్, నర్మెట సీఐ అబ్బయ్య గ్రామానికి వెళ్లి విచారణ చేశారు. వరకట్న వేధింపులను గూడెపు అజయ్, రాజమణి, సత్తయ్య, మహేష్‌లు చేయడంతో అనుశ్రీ మృతిచెందిందని, వారు కూడా నిజం ఒప్పుకోవడంతో పోలీసులు వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ

మండలంలోని నాగిరెడ్డిపల్లిలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుపై బుధవారం జనగామ ఏసీపీ పండరి చేతన్ నితిన్ విచారణ చేపట్టారు. గ్రామ సర్పంచ్ భవాని, ఆమె భర్త శశిధర్‌రెడ్డి తమను కులం పేరుతో దూషించారని గ్రామానికి చెందిన దళితులు ఆరోపించిన నేపథ్యంలో గ్రామంలో విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు ఉన్నతాధికారులకు అందిస్తామని పోలీసులు



తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ అబ్బయ్య, ఎస్ఐ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

### ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధవారం గజ్వేల్ లోని కేసీఆర్ క్యాంపు ఆఫీస్ లో క్రిస్టియన్ సొసైటీ జిల్లా అధ్యక్షులు మోసెస్, మండల అధ్యక్షులు రాజుతో కలిసి కేక్ కట్ చేయడంతో పాటు ముందస్తుగా ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి క్రిస్టియన్ సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.పండగ వాతావరణంలో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం క్రిస్టియన్ సోదరుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, అలాగే క్రిస్మస్ గిఫ్టులను పంపిణీ చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నాయకులు ఖాజా విరాసత్ అలీ, గుంటుకు రాజు పాల్గొన్నారు.

# ఏఐటీయుసిలో చేరిన హమాలి కార్మికులు

**ప్రజాపక్షం/గజ్వేల్:** దౌలాపూర్ గ్రామంలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు శివలింగ్ కృష్ణ ఆధ్వర్యంలో హమాలి కార్మికులు ఏఐటియుసి కార్మిక సంగంలో చేరి సభ్యత్వం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, జిల్లా నాయకులు బొడ్ల సాయి, స్థానిక సర్పంచి కృష్ణ, హైకోర్టు న్యాయవాది కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 లక్షల 50 వేల ప్రమాద బీమా చెక్కు అందజేత

**ప్రజాపక్షం/గజ్వేల్:** పట్టణానికి చెందిన కాశమైన చేతన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో చెందగా, బాధిత మృతుడి కుటుంబానికి 10.50 లక్షల క్లెయిమ్ చెక్కును స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అధికారులు బుధవారం అందజేశారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ఆయన పాలసీ తీసుకోగా, అనాథగా మారిన ఆ కుటుంబానికి సదరు సంస్థ అండగా నిలిచింది. చేతన్ కుమార్ మృతి విషయాన్ని గజ్వేల్ బ్రాంచ్ ఏజెంట్ నరసింహారెడ్డి కంపెనీ దృష్టికి తీసుకెళ్లడంతో, ఆయన తల్లి బాలమణికి చెక్కు అందజేశారు. కష్ట కాలంలో భీమా సొమ్ము ఆర్థికంగా ఆదుకుంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ పాలసీ చేయాలని సికింద్రాబాద్ జోనల్ హెడ్ యుగంధర్ నారాయణ స్పష్టం చేశారు. ఇన్సూరెన్స్ ట్రైనర్ సాయి ఆదిత్య, క్లెయిమ్స్ హెడ్ అమీర్ భాష, బ్రాంచ్ మేనేజర్ శివప్రసాద్, గుడాల రాధాకృష్ణ, పాత రాజు, నరసింహారెడ్డి, ప్రసాద్, స్వామి, రాజారాం, ప్రభు, గిరిప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేటలో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సలేంద్రి కనకయ్యకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. అనంతరం బచ్చన్నపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మచారి సోదరుని ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. తర్వాత కొన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కమలాకర్ మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం చెప్పి ఓదార్చారు.



మాజీ ఎంపీటీసీ మసూద్, సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, బండ నాగారం సర్పంచ్ రాములు, రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, బాలరాజు, రమేష్, నరేష్, శ్రీను, రాజేష్, వెంకట్‌రెడ్డి, సిద్ధిరాములు, కమలాకర్, పాల్గొన్నారు.

# బస్సు పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/గజ్వేల్:** సికింద్రాబాద్ నుండి వర్గల్ క్షేత్రానికి ఉదయం 7 గంటలకు వచ్చే హకీంపేట డిపో బస్సు నిలిచిపోవడంతో భక్తులు, ప్రయాణికులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ బుధవారం వర్గల్ సర్పంచ్ దేవగనిక జయభారతి ఆధ్వర్యంలో హకీంపేట డిపో మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్) వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. అలాగే వర్గల్ క్షేత్రం నుండి ప్రముఖ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రానికి బస్సును అనుసంధించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. దీంతో డిపో మేనేజర్ సానుకూలంగా



స్పందించినట్లు సర్పంచ్ జయభారతి పేర్కొన్నారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగరాజు, రవీందర్ రెడ్డి, హుస్సేన్, జహీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గజ్వేల్ మాజీ సర్పంచ్ కిష్టయ్య మృతి


**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ మాజీ సర్పంచ్ పోగుల కిష్టయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజమౌళి గుప్త, గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పార్థసారథి రాజు, కాంగ్రెస్ నేత గుంటూకు శ్రీనివాస్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి



చేసిన మాజీ సర్పంచ్ కిష్టయ్య సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మృతి పేదల సంక్షేమానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

# వెల్దుర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా నరసింహారెడ్డి

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా హస్తాల్పూర్ గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి గారి నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్లు అందరు కలిసి ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను సమానంగా చూస్తానని అన్ని గ్రామ పంచాయతీలకు నిధుల కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులుగా వెల్దుర్తి నాగమణి కార్యదర్శిగా బానోత్ నాగేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** రామయంపేట్ మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన జము ఎల్లవ్వ నిన్నటి రోజు ఆర్టీసీ బస్సు కింద పడి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. అట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గట్టు సుశీల కుమారుడైన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి సర్పంచి సుశీల చేతుల మీదుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఆర్థిక సాయం అందజేసిన గట్టు ప్రశాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ వార్డు మెంబర్లు మ్యదరి సిద్దరాములు, కొంతలపల్లి రాములు, కుంటి సునీత, శంకర్ బాబు, కొంతలపల్లి నరేష్, మృతురాలి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## సరిహద్దు బ్రిడ్జ్ నీ పరిశీలించిన అధికారులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** సరిహద్దు గ్రామాలకు వెళ్లే రోడ్డులో బ్రిడ్జ్ ప్రమాదకరంగా ఉంది. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామం నుండి కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం ఇస్సా నగర్ వెళ్ళే రోడ్డులో గల బ్రిడ్జ్ గత కొన్ని నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు ప్రమాదకరంగా తయారైంది. అందుకు బుధవారం రోజున పంచాయతీ రాజ్ ఏఈ శరత్ కుమార్, బ్రిడ్జిని పరిశీలించారు. అలాగే గ్రామంలోని 1 వార్డులో నెలకొన్న మురికి కాలువ సమస్యను అధికారులకు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ములుగు జిల్లా ప్యానెల్ కౌన్సిల్‌గా కన్నోజు అనిల్ కుమార్



**ప్రజాపక్షం/ములుగుః** జిల్లా కోర్టులో కేంద్ర ప్రభుత్వం తరుపున కేసులను వాదించేందుకు జిల్లా ప్యానెల్ కౌన్సెల్‌గా ములుగు జిల్లా కు చెందిన కన్నోజు సునీల్ కుమార్ నియమితులయ్యారు. ఈ మే రకు కేంద్ర ప్రభుత్వం ముగ్గురు న్యాయవాదులను జిల్లా ప్యానెల్ కౌన్సిల్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కన్నోజు సునీల్ కుమార్ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగనున్నారు. 2009 నుండి న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని ఇక్కడ న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఆయన నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వెలిబుచ్చారు. ఈ నియమకానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి సునీల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతరలో తీసుకునే ఏర్పాట్లపై సమావేశం



**ప్రజాపక్షం/ములుగుః** జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అధ్యక్షతన జిల్లా ఉప వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ జిల్లా ప్రోగ్రాం అధికారులు, 108 వాహనాల జిల్లా మేనేజర్‌తో రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర 2026లో ఏర్పాట్లపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో టిటిడి కళ్యాణ మండపంలో 50 పడకల వైద్యశాల, మందులు సర్జికల్ పరికరాలు, మంచాలు సమకూర్చుకొనుట, వైద్యశాలలో, జాతర ఏర్పాటు చేస్తున్న 30 ఉచిత వైద్య శిభిరాలలో స్పెషలిస్టు డాక్టర్లు వైద్యాధికారులు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎన్ఓలు, ఆశా కార్యకర్తలు మొదలగు సిబ్బంది మూడు షిఫ్ట్‌లలో పనిచేయుటకు ప్రణాళికలను తయారు చేస్తున్నామని తెలిపారు. ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ కొరకు రోగులను తరలించుటకు 108 వాహనాలను అన్ని వేళల్లో అందుబాటులో టిటిడి కళ్యాణ మండపంలోని వైద్యశాల బస్టాండ్, జంపన్నవాగు వద్ద వాహనాల ఏర్పాటు గురించి ప్రణాళికలు తయారు చేశామని వివరించారు.జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, 108 వాహనాల జిల్లా మేనేజర్ రాజ్‌కుమార్, 108 సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

**ప్రజాపక్షం/ములుగుః** ఆధార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ సూచించారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ..డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా మల్లంపల్లి మండల ప్రజలు ఆధార్ అప్‌డేట్ చేసుకోవడానికి, బయోమెట్రిక్ అడ్రస్, మొబైల్ నెంబర్ అప్‌డేట్ చేసుకోవడానికి ములుగు జిల్లా కేంద్రానికి రావాల్సి వచ్చేదని, దీనితో ప్రజల ఇబ్బందులు గమనించి ఆధార్ సేవా కేంద్రం మంజూరుకి కృషి చేసిన ములుగు జిల్లా కలెక్టర్, మీ సేవ కమిషనర్‌కు మల్లంపల్లి ప్రజల తరుపున, ఐటి శాక తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఆధార్ సేవా కేంద్రం నిర్వాహకుడు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆధార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలకు అందించాలని, ఆధార్ సంస్థ గైడ్‌లైన్స్ ప్రకారం సర్వీసులు అందించాలని, ఎటువంటి పొరపాటు లేకుండా దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్ని రకాల ఆధార్ నమోదుకు సంబంధించి ఫ్లెక్సీలు ఎల్లప్పుడూ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపిడిఓ ఎండి రహీముద్దీన్, మల్లంపల్లి సర్పంచ్ ల్యాధ శ్యామ్‌రావు, పంచాయతీ కార్యదర్శి పోలురాజు, పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేద్దాం

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేసి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ను విజయవంతం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు.జనవరి చివరి వారంలో ప్రారంభమయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ట్రాఫిక్ బందోబస్తు బాధ్యతలు అప్పగించడంతో, వరంగల్ సీపీ కమిషనరేట్ కు చెందిన డిసిపి, అదనపు డిసిపి ఏసీపీ లతో హన్మకొండ జిల్లా కేంద్రం నుండి జాతర జరిగే ప్రదేశం జరిగే ప్రధాన రోడ్డు మార్గాన్ని సీపీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాహన పార్కింగ్, హోల్డింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెట్టే ప్రదేశాల్లో ఏర్పాటు బందోబస్తు సీపీ క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపారు. అనంతరం సీపీ గట్టమ్మ గుట్ట వద్ద ఆర్టీసీ బస్సు లు, ప్రవైట్ వాహనాల పార్కింగ్ ప్రదేశాలతో పాటు,జాతర ప్రదేశాన్ని చేరుకునే మార్గాలు, అలాగే ట్రాఫిక్ సమస్య తలెట్టినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలపై సీపీ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న సీపీ

బుధవారం ఉదయం మేడారం కు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు.సీపీ వెంట ములుగు ఎస్పీ సుధీర్ కేకన్, ఈస్ట్ జోన్ డిసిపి



అంకిత్ కుమార్, ములుగు ఓఎస్‌డి శివం ఉపాధ్యాయ, అదనపు డిసిపి ప్రభాకర్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, సత్యనారాయణ, సతీష్ బాబు,డి. ఎస్పీ రవీందర్ తో ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలి

### టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

**ప్రజాపక్షం, తొర్రూరు :** జనగామలో నెల 28, 29 జరిగే టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ కోరారు. బుధవారం డివిజన్ కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ తొర్రూరు పాఠశాల ఆవరణలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్య చేతుల మీదుగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ప్రభుత్వ పాఠశాలలు మెరుగుపడాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. నాగమల్లయ్య మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, టెట్ నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విద్యా సదస్సుకు వక్తలుగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, మాజీ ఆర్టీఐ కమిషనర్ నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ పాల్గొంటారని తెలిపారు. ఈ



సమావేశాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రంజిత్‌కుమార్, రఫీ, చైతన్య, జనార్ధన్, వంశీకృష్ణ, యాకయ్య, శంకర్, యాకేందర్, నాగమీరా, నర్సయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవులకు ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం క్రిస్టియన్లకు శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

శాంత, ప్రేమ, కరుణల సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని, ప్రజలు ప్రేమ, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవంచాలని, భగవంతుని దీవెనలు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

# అభివృద్ధికి ఇంధనం లాంటివి రెవెన్యూ వసూళ్లు-డిఇ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** అభివృద్ధికి ఇంధనం లాంటివి రెవెన్యూ వసూళ్లని కావున బకాయిలు రాబట్టాలని స్టేషన్ ఘనపూర్ డీఈ బి సారయ్య సిబ్బందికి సూచించారు. బుధవారం స్టేషన్‌ఘనపూర్ డివిజన్ పరిధిలో, పాలకుర్తి సబ్ డివిజన్‌లోని పలు గ్రామాలలో విద్యుత్ బిల్లుల వసూల్ల కేంద్రాలలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ కరెంటు బిల్లులు, బకాయిలు లేకుండా సక్రమంగా చెల్లించాలన్నారు. లైన్ ఇన్స్‌పెక్టర్ పూజారి రమేష్, మహేందర్ రెడ్డి,



అసిస్టెంట్ లైన్మెన్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా ఓబులాపూర్ సర్పంచ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఓబులాపూర్ సర్పంచ్ దొంతమల్ల సంతోష్‌కుమార్ అన్నారు. బుధవారం అభివృద్ధిలో భాగంగా నీటి సమస్య పరిష్కారానికి మొదటి కార్యక్రమానికి ఆయన కొబ్బరి కాయ కొట్టి బోరుబండిని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, గార్లపాటి నీరజారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపస్పంచ్ సమ్మయ్య, వార్డు



సభ్యులు జలీల్ పాష, రేణుక, స్వప్న, కుమార్, రమ, శారద, కార్యదర్శి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా లక్ష్మినారాయణ నాయక్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ, యాంటీ క్వాకరీ కమిటీ కన్వీనర్‌గా డా. లకావత్ లక్ష్మి నారాయణ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎంఏ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తానన్నారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కిషన్, అశోక్, స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ దయాలొసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు క్రీడలలో ప్రతిభ చాటాలి.. సర్పంచ్ జోగేశ్వర్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** విద్యార్థులు క్రీడలలో ప్రతిభ చాటాలని చిన్నమడూర్ సర్పంచ్ మైదం జోగేశ్వర్ అన్నారు. బుధవారం మండలంలోని చిన్నమడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ హాస్టల్ విద్యార్థులకు సాఫ్ట్ బాల్ క్రీడారంగంపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ క్రీడల ద్వారా శరీర ధృడత్వంతోపాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి లక్ష్మి నారాయణ, బీసీ హాస్టల్ వార్డెన్ పూర్ణచందర్, పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ గ్రామంలో బుధవారం నాడు మహ్మద్ ఇమ్ము సాబ్ మృతిచెందడంతో కోలుకొండ గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్‌లు మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామపార్టీ అధ్యక్షుడు గనుపాక ఎల్లేష్, నాయకులు మోహన్, బాబు, రాంమూర్తి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం

**ప్రజాపక్షం/రేగోడ్ :** ఒడల కేంద్రంలో ని ప్యారారం గ్రామానికి చెందిన ముప్పారం వీరప్ప21బుదవారం కుటంబ సమస్యలతో భాధపడుతూ ఫోన్ కలవకపోడంతో బంధువుల వద్ద లేడని తండ్రి ముప్పారం మొగులయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్సై శంకర్ తెలిపారు.

# అందుబాటులోకి సిఆర్ఐ పంప్స్ నూతన ఆవిష్కరణలు



**ప్రజాపక్షం/ములుగుః** మెరుగైన నాణ్యతతో అందుబాటులోకి సిఆర్ఐ పంప్స్ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తిరుమల ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ రవి అన్నారు. బుధవారం తిరుమల ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్స్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణలో సిఆర్ఐ పంప్స్ వారి ప్రొడక్ట్ ములుగు జిల్లా రైతులకు నూతన వినియోగదారులకు మెరుగైన నాణ్యత ప్రమాణాలతో నూతన ఆవిష్కరణలు చేపడుతున్నట్లు ఏ పంప్స్ వారు చేయని విధంగా సిఆర్ఐ పంప్స్ చేస్తున్నట్లు తిరుమల ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ రవి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని తిరుమల ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్స్ దుకాణంలో సిఆర్ఐ పంప్స్ ఉద్యోగి సాయి ఆధ్వర్యంలో నూతన హౌస్ వైరింగ్ వైభవంగా లాంచింగ్ చేయడం జరిగింది. సాయి ఉద్యోగి మాట్లాడుతూ సిఆర్ఐ హౌస్ వైరింగ్ కేబుల్ అత్యాధునిక టెక్నాలజితో కూడుకొని తక్కువ ధరకే అందిస్తున్నట్లు సిఆర్ఐ పంప్స్ ఉద్యోగి సాయి వివరించారు.

# ఆపదలో ఉన్న మాకు చేయూత ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన మా నాన్నగారు శ్రీరామోజు వెంకటనారాయణ చారి అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా ఆ ష్ట సమయంలో తమను ఆదుకున్న గ్రామస్తుల అందరికి బాధితకుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అనారోగ్యం మరణాంతరం ఎదురైన ఆర్థిక ఇబ్బందుల సమయంలో ఊరందరూ స్పందించి ఎవరికి తోచిన విధంగా వారు విరాళాలు 36,399వేల రూపాయలు అందించడం వల్ల దహన సంస్కారాలు సహజవుగా నిర్వహించగలిగామని ఆ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు ఆపదలో ఉన్నప్పుడు ధనవంతుడు పేదవాడు అనే తేడా లేకుండా ఊరంతా మాకు అండగా నిలిచింది ఈ సహాయం మా కుటాంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది సహకరించిన ప్నతి గ్రామస్తులకి మా కుటుంబం తరుపున మనస్ఫూర్తిగా కృతజ్ఞత తెలియజేస్తూన్నాం అని తెలిపారు.

# పసర ఎస్ఐ ఆధ్వర్యంలో ఫుట్‌పాత్ క్లియర్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామంలో ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు బోర్డుల కారణంగా ప్ర.లకు త్రీవ ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో పసర ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు పోలీసు సిబ్బంది దుకాణదారులకు ముందుగా హెచ్చరికలు జారీ చేసి అనంతరం ఫుత్‌పాత్‌పై ఉన్న వస్తువులను తొలగించారు రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రమాదాలు నివారించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు భవిష్యత్తులో ఫుట్‌పాత్ లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పస్రా గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య సుమలత పాల్గొన్నారు.

# రత్నాంజలి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నగదు రహిత లావాదేవిలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలోని పస్రా గ్రామంలో బుదవారం రోజున రత్నాంజలి గ్రామైక్య సంఘం నగదు రహిత లావాదేవిల గురించి సేర్ఫ్ నుంచి వచ్చిన సీఆర్పీలు మహిళా సంఘ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈసమావేశానికి ఏపిఎం శ్రీమతి శ్రీలత సీసీ మేడం శ్రీమతి సుహాసని గ్రామ సంఘం ఓబి అధ్యక్షురాలు మద్దినేని రేణుక కార్యదర్శి సామ శారద కోశాధికారి తీగల మంజుల 25 సంఘాలకు చెందిన సభ్యులు హాజరుకావడం జరిగింది వివోలో ఉన్న అన్ని సంఘాలు నగదు రహిత లావాదేవిలను సభ్యుల వారిగా సంఘానికి ఉన్న లోన్ ఖాతాకు పోదుపు ఖాతాకు సభ్యురాలు యొక్క మొబైల్ నెంబరు ఆధార్ నెంబర్ కు బ్యాంకు బుక్ లింకు చేసుకొని ప్రతి నెల సంఘం సమావేశంలో నగదు కాకుండా ఏటిఎం నుంచి గానీ ఫోన్ పే లనుండి గాని లోన్ ఖాతాకు పోదుపు ఖాతాకు పోదుపు ఖాతాకు సభ్యురాలు చెల్లించాల్సిన రూపాయలను చెల్లించవలసిందని ఈ రోజు సమావేశంలో సీఆర్పీలు వివరించడం జరిగింది.

# రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

## తిగుల్ పిహెచ్‌సిని
## ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్ష/జగదేవ్‌పూర్:** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు స్నేహపూరిత వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు. బుధవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిగుల్ పిహెచ్‌సిని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందుతున్న ఆరోగ్య సేవలను పర్యవేక్షించారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించి ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధిపనులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను తిరిగి పరిశీలించారు. ఆసుపత్రి అవరణలో పేరుకు పోయిన పిచ్చిమొక్కలను వెంటనే తొలిగించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత కొరవడితే సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనులను వెంటనే పూర్తి చేసి రోగులకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. పిహెచ్‌సిలో రోగులకు కనీస వసతులు సత్వరమే కల్పించాలని అధికారులకు సూచించారు. కాగా తిగుల్ నూతన సర్పంచ్‌గా మహిళ ఎన్నికకావడం పట్ల కలెక్టర్ హర్ష, వ్యక్తం చేయగా సర్పంచ్ కుడుదుల రజీత పేదల కోసం, గ్రామాభివృద్ధికి పెద్దపీఠ వేయాలని పేర్కొన్నారు.

### వైద్య సిబ్బంది కోసం మంత్రిని కలవండి

తిగుల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత మూలంగ పేదలకు సరైన వైద్య సేవలు అందటం లేదని సిబ్బంది ఏర్పాటుకు కలెక్టర్ చోరవ చూపాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. పిహెచ్‌సిని ఆకస్మికంగా పర్యాటించిన సందర్భంగా ఆయన ఆసుపత్రిలో చోటు చేసుకున్న సమస్యలపై కలెక్టర్ హైమావతికి వినతిపత్రం అందించగా, సిబ్బంది ఏర్పాటు కోసం రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోవాలని ఆమే వారికి సలహా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న ఆసుపత్రి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోవాలని ఉచిత సలహా ఇవ్వడంతో దయానందరెడ్డి విస్మయం వ్యక్తం చేశారు.



# దొంగతనం కేసులో నిందితులు అరెస్ట్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామ శివారులోని పెద్దమ్మగుడిలో దొంగతనం చేయబోయిన నిందితులను బుధవారం సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం రాజన్నసిరిసిల్లా జిల్లా తెట్టేకుంట గ్రామానికి చెందిన వల్లెపు పర్శరాములు అలియాస్ రాము @గంగరాజ్ @గంగారాం గంగయ్య(22) ప్రస్తుతం సిద్దిపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఉంటున్నాడని తెలిపారు. 22/12/2025 మంగళవారం రోజు అతని బార్య లావణ్య@లక్ష్మి తో కలిసి బక్రిచెప్యాలలోని పెద్దమ్మగుడి తాళంను ఇనుపరాడ్‌తో పగలగొట్టి,దేవాలయం లోపలికి వెళ్లి హుండి తాళం పగులగొట్టుచుండగా గ్రామానికి చెందిన వ్యక్తులు వచ్చి పట్టుకొని త్రీటౌన్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు వెళ్లి నిందితులను అదుపులోకి విచారణ చేసి గతంలో ఉమ్మడి కరీనంగర్ జిల్లాలో గుడి దొంగతనాల కేసులో కరీంనగర్ జైలుకు వెళ్లి వచ్చినాడని తెలిపారు. నిందితుల నుండి ఇనుపరాడ్,మొబైల్‌పోన్,సిద్దిపేట వన్‌టౌన్ పరిధిలో దొంగతనం చేసిన మోటర్ సైకిల్ AP25AK6637 స్వాధీనం చేసుకొని,Cr no.434/2025,U/s331(3),305 r/w 62 కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

# అరుదైన బ్రెయిన్ ట్యూమర్‌కు విజయవంతమైన చికిత్స

## ఆదునిక రేడియో థెరఫితో రోగి ప్రాణాలు
## కాపాడిన యశోద వైద్యులు




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అరుదైన వెంట్రిక్యూలర్ బ్రెయిన్ ట్యూమర్‌కు క్లిష్టమైన శస్త్రచికిత్సతో పాటు ఆధునిక రేడియో థెరపి అందించి సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన రోగి ప్రాణాలు కాపాడినట్లు యశోద మలకపేట ఆసుపత్రి వైద్యబృందం వెల్లడించారు. బుధవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో యశోద ఆసుపత్రి వైద్యబృందం అంకాలజిస్టు డాక్టర్ కీర్తి రంజన్‌మోహంతి, డైరెక్టర్లు గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌లు మాట్లాడారు. సిద్దిపేటకు చెందిన నిమ్మ సురేష్ (31) గత 20 రోజులుగా తీవ్రమైన తలనొప్పి,వాంతులు, సమతూల్యత కోల్పోవటం వంటి సమస్యలు తలెత్తటం వైద్యులను సంప్రదించినట్లు తెలిపారు. వివిధ పరీక్షల్లో ఎడమలాటరేల్ వెంట్రికల్‌లో అరుదైన న్యూరో సైటోమా ట్యూమర్ ఉన్నట్లు ఎంఆర్ఐ స్కాన్‌లో గుర్తించినట్లు చెప్పారు. వైద్యులు క్రానియోటమి ద్వారా ట్యూమర్‌ను శస్త్ర చికిత్స చేసి తొలగించారు. బయాస్పి, హిస్టోపథాలజీ పరీక్షల్లో ఇది గ్రేడ్ 2 న్యూరో సైటోమోగా నిర్ధారణ అయింది. కొంత మిగిలిన ట్యూమర్ భాగం ఉండటంతో రాపిడ్ ఆర్క్ టెక్నిక్ ద్వారా 6000 సిజివై మోతాదులో 30 ప్రాక్షన్లుగా ఆధునిక రేడియోథెరఫి చికిత్సను అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగి సురేష్ సాధరణ జీవితం గడపుతున్నారన్నారు. ఇలాంటి అరుదైన బ్రేయిన్ ట్యూమర్ కేసుల్లో శస్త్ర చికిత్స ఆనంతరం ఖచ్చితమైన రెడియోథెరఫి అత్యంత కీలకమన్నారు. ఆధునిక సాంకేతికతతో ట్యూమర్‌ను సమర్థవంతంగా నియంత్రించగలిగినట్లు తెలిపారు.ఆత్యాధునకమైన అత్యవసర వైద్య సేవలు ఐసియు,నిపుణులైన సర్జరీ, అంకాలజీ బృందాలు. 24 గంటలు అందుబాటులో ఉండటమే ఇలాంటి క్లిష్ట కేసుల్లో విజయానికి కారణమని తెలిపారు. సురేష్ సాధరణ జీవితం గడుపుతూ వైద్యుల పర్యావేక్షణలో ఉన్నట్లు పేర్కొన్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం

## రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన
## శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కాంగ్రెస్ సర్కార్ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి అన్నారు. ప్రజల నమ్మకంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆరుగ్యారంటీలను సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. బుధవారం సిద్దిపేటలో చిన్నకోడూరు మండలం విఠలాపూర్ సర్పంచ్ దాసరి నాగమణి ఎల్లం కాంగ్రెస్‌లో మంత్రి వివేక్‌వెంకటస్వామి సమక్షంలో చేరారు. పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సిద్దిపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ రోజురోజుకు బలోపేతమవుతుందన్నారు. రానున్న రోజుల్లో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు తమ పార్టీలో చేరునున్నట్లు తమకు బలమైనసంకేతాలున్నాయన్నారు.

# ప్రియారిటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## డిఆర్ఓ పద్మజరాణి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** ప్రయారిటీ రంగాలకు నిర్దేశించిన ఋణ లక్ష్యాలను బ్యాంకులు తప్పని సరిగా సాదించాలని జిల్లా రెవెన్యూ అదికారి పద్మజరాణి బ్యాంకర్లకు సూచించారు. డిస్ట్రిక్ కన్సరేటీవ్ కమిటీ ,డిస్టిక్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో డిఆర్ఓ అద్యక్షతను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఏజిఎం లక్ష్మి శ్రావ్య నాబార్డ్ ఏజిఎంవి కృష్ణ తేజ ,డిసిసిబీ బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రీక్ మేనేజర్ నరింగ్ రావు సంక్షేమ శాఖల అదికారులు, డిఆర్‌డిఏ తదితర శాఖల అధికారులు అన్ని బ్యాంకుల నియంత్రణాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎల్టీ ఎం నర్సింగ్ రావు సాదించిన ఋణ లక్ష్యాన్ని వివరించారు. సెప్టెంబర్ 2025 నాటికి పంట ఋణాల రూ. 1509.73, కోట్లు ( 86.25శాతం) మొత్తం వ్యవసాయ ఋణాలు రూ. 2681.34 (78.67 శాతం) ప్రయారిటీ రంగ ఋణాలు రూ. 4715.43 కోట్లు ( 4715.43 శాతం) మొత్తం ఆడ్వాన్సులు రూ. 10676.28 కోట్లు (91.09 శాతం) అందించినట్లు ఎల్‌డి ఎం వెల్లడించారు. విద్యరుణాలు ,గృహరుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర అన్నిరంగాల వారీగా లక్ష్యాలను సాదించిన పురోగతిని బ్యాంకు నియంత్రణాధికారులతో క్షుప్తంగా చర్చించారు. బ్యాకుంలు సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాలో ఆర్థికాబివృద్ధి పసంక్షేమ పథకాల లక్ష్యాల సాదన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నాబార్డ్ ఏజిఎం కృష్ణ తేజ మాట్లాడుతూ వ్యవసాయ మౌళిక వసతుల రుణాలు కిసాన్ క్రెడిట్ కార్డు పశుపోషణ, మత్స్యకార రుణాలు వంటి రంగాల్లో అర్హులైన లబ్దిదారులకు ఋణా ల మంజూరును పెంచాలని బ్యాంకర్లను సూచించారు.

# సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంటుకు పీరపల్లి వాసి ఎంపిక

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** హైదరాబాద్ డిసేబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26,28న ఉప్పల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌కు జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామానికి చెందిన ఇండ్ల ప్రశాంత్ ఎంపికయ్యారు. తెలంగాణ క్రికెట్ ఆసోసియేషన్ ఫర్‌ది డిసేబుల్డ్ తరుపున అల్ రౌండర్‌గా ఎంపికయ్యాడు. కోచ్ చంద్రభాన్ గిరి తమ టీంకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కాగా క్రికెట్ క్రీడాకారుడు అతి నీరుపేద కావడంతో పాటు క్రికెట్ కిట్టు కొనలేని స్థితిలో ఉన్న ఆయనకు ఆబిఆర్ఎస్ పార్టీ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు, సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సాయం అందించి పోత్సహించారు.

# రేషన్ డిలర్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** రేషన్ డీలర్‌గా తన విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా విజయం సాధించిన రేషన్ డీలర్‌ను రేషన్ డీలర్ల జిల్లా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తిగుల్ నర్సాపూర్ సర్పంచ్‌గా విజయం సాధించిన ఏలూరి సంధ్య శ్రీనివాస్‌ను సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి షబానా తబ్సుం అజీజ్, ఉపాధ్యక్షులు రమేష్, మండల డీలర్లు సర్పంచ్‌తో పాటు పాలక వర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు నర్సింలు, మునీర్, బలరాం, పరమేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన బందారం గ్రామ సర్పంచ్ గంగాధర్



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాకా మండల పరిధిలోని బందారం గ్రామంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కొలుపుల గంగాధర్ బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌళిక వసతులు,రహాదారులు,ప్రజలకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ పరంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాభివృద్ధికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ భేటీలో గంగాధర్‌తో పాటు గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగుల వెంకట్,ర్యాగల రాజు,గంగుల మల్లేశం పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కృషి

## సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు

**ప్రజాపక్షం/కొండపాక:** ఇల్లు లేని అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు తెలిపారు.బుధవారం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హౌసింగ్ ఏఈ శిల్పాతో కలిసి పరిశీలించారు. అందని లబ్దిదారులకు త్వరితగతిన బిల్లులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఈని కోరారు.గ్రామంలోని పేదలందరికి పక్కా ఇండ్లు అందే వరకు తన వంతు భాధ్యతగా పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సుపై డ్రైవర్ అత్యాచారయత్నం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కామంతో కళ్లు మూసుకుపోయిన ఓ కామాంధుడు ఆస్పత్రిలో పని చేసే నర్సుపై అఘాయిత్యానికి యత్నించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగరంలోని పైంరవేట్ ఆస్పత్రి నర్సుపై డ్రైవర్ ఆత్మహచారయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1వ పిఎస్‌లో ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేస్తున్న నర్సు ఆస్పత్రిలో పని చేసే హన్మాండ్లుకు రోహిత్ స్నేహితుడు కావటంతో తరచూ ఆస్పత్రికి వచ్చే వాడు ఇదే క్రమంలో రెండు రోజుల క్రితం రాత్రి ఆస్పత్రికి వచ్చిన రోహిత్ డ్రైవర్ అక్కడే సేద తీరేందుకు వచ్చి యువతి తప్పించుకుని డయల్ 100కు ఫిర్యాదు చేయటంతో విచారణ చేపట్టిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రఘుపతి తెలిపారు.

# జజ్జాపూర్ సఘటన పై ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ





### ఈ నెల30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

### కమిషన్ చైర్మన్ లక్కి వెంకటయ్య

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఎస్సీ దారి ఘటనపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు పెద్దూల్ద్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమీషన్ సభ్యులు రాంబాబు బుదవారం గ్రామాన్ని సందర్శించి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు. సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములు ఇంటి షెడ్డు కూల్చి వేసిన ఘటనపై భాదిత కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై పూర్తిగ అగ్రవర్ణాల దాడిగేనే భావిస్తున్నమని కమీషన్ చైర్మేన్ పెర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై ఇప్పటికి ఆరుగురిపై కేసులు నమోదు అయ్యాయని పోలీసు అధికారులు తమకు తెలిపారని అన్నారు. బాద్యులపై కఠిన చర్యలు తీసుకొని చట్టప్రకారం తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా యంత్రాంగాన్ని కమీషన్ ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా గ్రామంలో శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలని అదికారులకు ఆయన సూచించారు. ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులు,ఖండించాలని సామాజిక సమాన్వత్వాని కాపాడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, న్యాయం ,, సామరస్యాన్ని కాపాడటమే ఎస్సీ ఎస్టీ కమీషన్ ప్రదాన లక్ష్యమని తెలిపారు. ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణకు కమీషన్ ఎప్పుడు అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ఇంచార్జీ డిపిఓ జానకిరెడ్డి, సహాయ సాంఘీక సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు పోలీస్ శాఖ అదికారులు సంబందిత శాఖల అదికారులు షెడ్యూల్ కులాల, నాయకులు ప్రజా ప్రతినిదులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో విద్యార్థులు ప్రతిభను చాటాలి

### సిద్దిపేట నియోజకవర్గంలోని విద్యార్థుల తల్లి-దండ్రులకు మాజీ మంత్రి హరీష్‌రావు లేఖ

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట నియోజక వర్గంలోని పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలో మంచి ప్రతిభను చాటాలని.. మీ బిడ్డలు పదవరగతిలో ఫస్టు రావలన్నదే నా తపన అని విద్యార్థుల తల్లిదండ్రులకు మాజీ మంత్రి హరీష్‌రావు బహిరంగ లేఖ వ్రాసారు. ఈ ప్రపంచంలో హానీ కల్గించని వ్యసనం ఏదైన ఉందంటే అది చదువు మాత్రమేనని ,. ఎంత చదివితే అంత సత్ప్రయోజనం చేకూర్చగలిగే ఔషదం చదవే అన్నారు. చదువును నమ్ముకున్నవారంత తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకున్నారని ఉత్తరంలో పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాల్లో జన్మించి దేశాలను పాలించే స్థాయికి ఎదిగిన వారు కొందరైతే నేటి సాంకేతిక యుగానికి సంస్కరణలు రచించిన వారు ఇంకెందరో ఉన్నారని. ప్రణాళిక బద్దమైన చదువు మన తలరాతనే మారుస్తుందని ఏన్నో సజీవ సాక్షాలున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను విద్యార్థుల తల్లి దండ్రులతో పంచుకోవటానికి ఇదే సరైన సందర్భమని భావిస్తున్నట్లు తెలిపారు. మరి కొద్ది రోజుల్లో మీ పిల్లలు పదో తరగతి పరీక్షలు రాయబోతున్నారని వారి చదువులో ఇది అత్యంత కీలకమైన ఘట్టం. మంచి మార్కులతో గట్టెక్కితే ఉన్నత చదువులకు ముందడగు వేసే అవకాశం ఉంటుందని, లేదంటే మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి మీ పిల్ల చదువుకు ఏలాంటి అర్థం ఉండదన్నారు. మీ పిల్లలు తమ చదువులో విజయం సాధించిన మీరు ఇచ్చే అభినందన కన్నా మీ పిల్లలు పరీక్షల రాసే ముందు మీరు తీసుకునే ప్రత్యేక శ్రద్ధ ఏంతో ముఖ్యమన్నారు. అందుకే వార్షిక పరీక్షలు ముగిసే దాక పిల్లలపై దృష్టి సారించాలని సూచించారు. మీ పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా, విందులు, వినోదాలు, ఫంక్షన్లు., సినిమాలు, టివీల జోలికి వెళ్లకుండ చూడాలన్నారు. మీఇంటి పనులను సైతం చెప్పవద్దని కోరారు. పోటీ ప్రపంచంలో సాదాసిదాగా కాకుండ ప్రతిభన చాటితేనే మంచి అవకాశాలుంటాయన్నారు. మీ ఆశలకు, మీపిల్లల ఆశయాలకు వారధిగా తాను నిలబడుతానని , గత నాలుగేళ్లుగా మన సిద్దిపేట నియోజక వర్గంలో చదివిన పదో తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తున్నారన్నారు. సిద్దిపేట నియోజ కవర్గంలో వందశాతం మార్కులు సాధించి.. ప్రతిష్టాత్మకమైన బాసర త్రిపుల్ ఐటి విద్యాసంస్థల్లో 169 మంది విద్యార్థులు సీట్లు గర్వకారణమన్నారు. ఉచిత ఇంజనీరింగ్ విద్యతో పాటు మంచి ఉద్యోగాలు దక్కించుకున్నారన్నారు. మీ పిల్లలు మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలన్నదే నా ఆకాంక్ష, నాతపన అని పేర్కొన్నారు. తనవంతుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులతోపాటు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాధికారి నుండి మీ పిల్లలకు చదువు చెప్పె ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు కూడ సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. స్కూల్లో డిజిటల్ క్లాసులు. మోడల్ టాయ్‌లెట్స్ తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మార్కులు పెరిగినందుకు , డిజిటల్ కంటెంట్ పుస్తకాలు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాల ద్వారా ప్రతి సబ్జెక్టుపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ఆదర్శంగానిలిచిన సిద్దిపేట నియోజకవర్గం విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ఆదర్శంగా నిలవాలన్నదే నా తాపత్రయం, ప్రజాప్రతినిధిగా మీ కుటుంబాల్లో ఒకడిగా నావంతూ ప్రయత్నం తాను చేస్తున్నట్లు తెలిపారు.మీరు సైతం మీపిల్లలను బాగ చదివించి చదువుతో పాటు చేతిరాత చక్కగా ఉండేలా చూడాలన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో సెక్రటరీలు క్రియాశీలక పాత్ర పోషించాలి

### సమీక్ష సమావేశంలో

### ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/బోధన్:** పల్లెల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్‌లో బుధవారం నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శుల పనితీరు, విధులు, బాధ్యతల నిర్వహణపై సమీక్ష సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పల్లెల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పల్లెల ప్రగతి కోసం కార్యదర్శులు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, గ్రామ పంచాయతీకి సరిపడా నిధులు సమకూర్చుకున్నప్పుడే ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా మౌళిక సదుపాయాలు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. సుదీర్ఘకాలం నుంచి పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పన్ను వసూళ్లలో వెనుకబడి ఉన్న గ్రామ పంచాయతీల కార్యదర్శులకు నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని, డీపీఓను ఆదేశించారు. పని తీరు సక్రమంగా లేని వారిని ఎంతమాత్రం ఉపేక్షించ కూడదన్నారు. ప్రతి పల్లెల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యదర్శులు పనిచేయాలన్నారు. వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మురుగు కాల్వలు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సమీక్షకు హాజరు కాని కార్యదర్శుల గురించి వాకబు చేశారు. ముందస్తు అనుమతి లేకుండా సమీక్షకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని డీపీఓను ఆదేశించారు. పన్ను వసూళ్ల వివరాలను వెంటవెంటనే ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని అన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవమని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, బోధన్ డీఎల్పీఓ నాగరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.




## గురుకుల ప్రవేశపరీక్ష – 2025



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** తెలంగాణ ప్రభుత్వ ఆద్వర్యంలో 2026 27 విద్యా సంవత్సరానికి సాంఘీక సంక్షే బిసి సంక్షేమ గిరిజ న సంక్షేమ, మైనార్టీటీ సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల విద్యాలయాలలో ప్రవేశాల కోసం సామూహిక ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. 5వ తరగతి నుండి 9వ తరగతతి వరకు ప్రవేశా ల కోసం విద్యార్థుల జనవరి 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని సం గారెడ్డి జిల్లా సమన్వయ అధికారి (డిసిఓ) జి.కల్పన తెలిపారు. గు రుకుల ప్రవేశ పరీక్షను 22న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ గురుకుల విద్యాలయాలు, విద్యార్తులకు ఉచిత విద్య వసతి భోజనం ,వస్త్రాలు పుస్లకాలు వంటి అన్ని మౌళిక సదుపాయాలను అందిస్తునానయన తెలిపారు. అదే విధంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు జెఈఈ, నీట్ వంటీ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో సాంఘీక సంక్షేమ శాఖ పరిదిలోని గురుకుల పాఠశాలలు బాలుర గురుకుల పాఠశాలలు టీజిడబ్ల్యు ఆర్ఎస్ హత్నూర,టీజిడబ్ల్యు ఆర్ఎస్ సిం గూరు.టీజిడబ్ల్యు ఆర్ఎస్ న్యాల్కల్ టీజిడబ్ల్యు ఆర్ఎస్, నల్లవాగు, టీజిడబ్ల్యు ఆర్ఎస్ నారాయణ ఖేడ్, బాలికల గురుకుల పాఠశాలలో టీజిడబ్ల్యు ఆర్ఎస్ చిట్కుల్, టీజిడబ్ల్యు ఆర్ఎస్ ఇస్నాపూర్, టీజిడబ్ల్యు ఆర్ఎస్ రంజోల్, టీజిడబ్ల్యు ఆర్ఎస్ రాయికోడ్, టీజిడబ్ల్యు ఆర్ఎస్ అందోల్ . అర్హత గల అభ్యర్థులు దగ్గరలోని మీసేవ ఇంటర్నెటట్ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని మిగితా వివరాలకు www tocet. cgg. gov, in .సంప్రదించాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు ,ప్రజలకు సంగారెడ్డి, జిల్లా సమన్యాయాదికారి కల్పన విజ్ఞప్తి చేశారు.

## 350 చర్చిలకు క్రిష్మస్ కేకులను పంఫిణి

### పటాన్‌చెరు ఎమ్మెల్యే జిఎంఆర్





**ప్రజాపక్షం/ పటాన్ చెరువు :** ఏసు క్రీస్తు బోదనలు సదా ఆచరణీమని పటాన్చెరు శాసన భ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు,. క్రిస్మస్ పర్వదిన పురస్కరంచుకొని బుదవారం పటాన్చెరు డివిజన్ పరిదిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిదిలోని 350చర్చీలకు సొంత నిధులతో కేకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దల కాలంగా క్రిస్మస్, పర్వదినం పురస్కరించుకొన నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి కేకును పంపించి శుభాకాంక్షలు తెలియజేదం జరుగుతుందని తెలిపారు. శాంతికి ప్రేమకు క్రిస్మష్ పండుగ ప్రతీక అని అన్నారు. సోంత నిదులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడం తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిష్టయన్లు తగు ప్రాదాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం ప్రజలందరికి క్రిస్మష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్, స్లాన్లర్లు అబ్రహం ,బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట అభివృద్ధి జగ్గారెడ్డితోనే సాద్యం



**ప్రజాపక్షం/ సదాశివపేట :** గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సదాశివపేట పట్టణ అభివృద్ధి పూర్తిగ కుంటుపడిందని కాంగ్రెస్ నాయకుడు బిట్ల ప్రేమకుమార్ తీవ్ర విమర్శలు చేశారు. బుదవారం సదాశివపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో సదాశివపేటకు వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్లే పట్టణం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించిన స్థానిక నాయకులు నిర్లక్ష్యమూ ఇందుకు ప్రదాన కారణమని పేర్కొన్నారు. రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ తాగునీటి సరఫరా వంటి మౌళిక సదుపాయల్లో పట్టణం తీవ్రంగా వెనుకబడి ఉందని తెలిపారు. ప్రజల అనేక ఇబ్బందులు పడినా గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో టీపీసీవర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో సధాశివపేట అభివృద్ధి దిశగా ముందడుగులు పడుతన్నాయని బిట్ల కుమార్ అన్నారు. ఇప్పటికే చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు మరిన్ని నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని సమగ్ర అభివృది పథంలో నడిపించే సామర్థ్యాం జగ్గారెడ్డికి ఉందని ఆయన దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని సదాశివపేట అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్బంగా స్పష్టం చేశారు.